
andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

నిజామాబాద్ జిల్లా వార్తలు

5

గురువారం 2 మే 2024





ప్రచార హోరు

జిల్లాలో జోరందుకున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

- ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రచారం కొనసాగిస్తున్న అభ్యర్థులు
- ఈ ఎన్నికలు కీలకం కావడంతో మంతనాలపై దృష్టి పెట్టిన నేతలు
- ఉన్న పదిరోజుల్లో పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు


నిజామాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నేతల ప్రచారాలు జోరందుకున్నాయి. ఎండలను లెక్కచేయకుండా ప్రచారం నిర్వహిస్తూనే కొంత సమయాన్ని మంతనాల కోసం వినియోగిస్తున్నారు. తమకు దగ్గరగా ఉన్న నేతలను పలు సామాజిక వర్గాల నేతల దగ్గరికి పంపిస్తున్నారు. ఈ ఎన్నికల్లో సహకరించాలని కోరుతున్నారు. ఎండల్లో జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తూనే కొంత సమయాన్ని వినియోగించి ఆ వర్గాల నేతలతో చర్చలు జరుపుతున్నారు. ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. వారికి కావాల్సిన హామీలను ఇస్తూ ప్రచారాలను కొనసాగిస్తున్నారు. పలు సంస్థల ద్వారా తీసుకుంటున్న సర్వేల నివేదికల ఆధారంగా మరింత ప్రచార హోరును పెంచుతూనే ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రచారానికి ఇంకా 10 రోజుల సమయమే ఉండటంతో పూర్తిగా వెచ్చిస్తున్నారు. తమ కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, ముఖ్య అనుచరులను రంగంలోకి దించి పూర్తిస్థాయిలో ఈ ప్రచారాలను కొనసాగిస్తున్నారు. ఈ ఎన్నికలు అత్యంత కీలకం కావడంతో ఎలాగైనా గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇంకా పది రోజుల సమయం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఇంకా పది రోజుల సమయం ఉంది. ఈ ఉన్న సమయాన్ని పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో పూర్తిస్థాయిలో అన్ని గ్రామాల్లో పర్యటించిన సాధ్యం కాకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో రోడ్‌షోలు, సభలలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌లు పాల్గొంటున్నారు. తాము ఒకవైపు ప్రచారంలోకి వెళ్తూనే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, సీనియర్ నేతలను మరో ప్రాంతంలో ప్రచారం చేసుకునే విధంగా చూస్తున్నారు. ఎండల వేడి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరిన ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎండలు ఇబ్బంది పెడుతున్నా కొంత సమయం మధ్యాహ్నం ప్రచారం తగ్గించి మంతనాలపై దృష్టి పెడుతున్నారు. ఈ ఎన్నికలు ముగ్గురు అభ్యర్థులకు కీలకం కావడంతో పూర్తిస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు ఇతర నేతలకు పూర్తిస్థాయిలో ప్రచారం చేసే విధంగా చూస్తూనే ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి ఓటు కీలకం కావడం, శాసనసభ ఎన్నికల్లతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం ప్రతీసారి తక్కువగా ఉండటంతో అభ్యర్థులందరూ ఈ దఫా వాటిపై దృష్టి పెడుతున్నారు. తమకు అనుకూలమైన వర్గాలు మద్దతు ఇచ్చే విధంగా చూడటంతో పాటు పోలింగ్ శాతం పెంచేందుకు ప్రయత్నాలను చేస్తున్నారు. ఈ ఎన్నికలు ముగ్గురు అభ్యర్థులకు కీలకం కావడంతో ప్రధానంగా పలు సామాజిక వర్గ నేతలతో మంతనాలు జరుపుతున్నారు. తమకు సమయం సరిపోకపోవడంతో కుటుంబ సభ్యులు, అనుచరులు, దగ్గరగా ఉన్న నేతలను రంగంలోకి దించుతున్నారు. వారి ద్వారా పూర్తిస్థాయిలో ప్రయత్నాలు చేస్తూ చర్చిస్తున్నారు. తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. తాము గెలిస్తే వారికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెబుతున్నారు. పూర్తిసమయం ప్రచారానికి కేటాయిస్తూనే ఎక్కువ సామాజిక వర్గాలను తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటర్ల ఆధారంగా వివిధ వర్గాలు, సంఘాల నేతలతో చర్చిస్తూ పూర్తిస్థాయిలో ఈ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇంకా పది రోజుల గడువే ఉండటంతో ఎవరికి వారే గట్టి ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఎక్కువ వర్గాల మద్దతును కూడగడితే తమకు గెలిచే అవకాశం ఉందని భావిస్తున్నారు. అవసరం ఉన్న చోట ఎక్కువ మొత్తంలో ఖర్చు పెడుతూనే ప్రచారాలు కొనసాగిస్తున్నారు. వివిధ సర్వే ఏజెన్సీల ద్వారా నివేదికలు తీసుకుంటున్న అభ్యర్థులు తమకు ఏ మండలాలు, నియోజకవర్గాల్లో వ్యతిరేకంగా ఉందో పరిశీలించి వాటిపై మరింత ఫోకస్ పెడుతున్నారు.

ముగ్గురు ఉద్దండులే..

ప్రధాన పార్టీల ముగ్గురు అభ్యర్థులు రాజకీయంగా ఉద్దండులే కావడంతో పూర్తిస్థాయిలో ప్రచారంపై దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం సర్వశక్తులను ఒడ్డుతున్నారు. ప్రభుత్వ పథకాలు, వ్యక్తిగతంగా తాము చేసిన పనులను వివరిస్తూ మద్దతు కూడగడుతున్నారు. ఓటర్లు ఏవైపు ముగ్గుతారో కానీ అత్యధిక ఎండల నడుమ అభ్యర్థులు మాత్రం ప్రచారాలను కొనసాగిస్తున్నారు. వచ్చే పది రోజుల్లో మరింత జోష్‌గా ప్రచారం కొనసాగించేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఏవైపు మొగ్గు కనిపించకపోవడంతో అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో మద్దతు కూడగట్టేందుకు కష్టపడుతున్నారు. రాబోయే పదిరోజులే అత్యంత కీలకం కావడంతో పూర్తిస్థాయిలో ప్రచారం కొనసాగించేందుకు సిద్ధమయ్యారు. మంతనాలు ఎంతవరకు పనిచేస్తాయో పోలింగ్ తర్వాత తేలే అవకాశం ఉంది.





ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
- వీసీ ద్వారా ఏర్పాట్లను సమీక్షించిన సీఈవో

నిజామాబాద్ అర్బన్, మే 1: ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నామని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్‌రాజ్ బుధవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, ఎపిక్ కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన, పోస్టల్ బ్యాలెట్ కోసం చేపట్టిన చర్యలు, ఓట్ ఫ్రమ్ హోం, పోలీస్ సిబ్బందికి శిక్షణ, ఈవీఎంల ర్యాండమైజేషన్, వాటిని నియోజకవర్గాల కేంద్రాలకు తరలింపు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద చేపడుతున్న భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలతో పాటు డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల వద్ద ఏర్పాట్లు, సువిధ ద్వారా అనుమతుల జారీ, సీ విజిల్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడం, తదితర అంశాలపై ఒక్కో జిల్లా వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఎన్నికల సన్నద్ధత గురించి కలెక్టర్ సీఈవో దృష్టికి తెచ్చారు. 29 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడంతో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులందరికి గుర్తులు కేటాయించామన్నారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కోసం రెండు బ్యాలెట్ యూనిట్లు వినియోగించవల్సి ఉందని ఈ మేరకు బుధవారం వెయ్యి బియులు ఈవీఎం గోదాంకు చేరుకున్నాయని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం చే వాటి ఎఫ్ఎల్‌సీ జరిపిస్తున్నామని ర్యాండమైజేషన్ అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ నియోజకవర్గ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 85 ఏళ్ల దాటిన సీనియర్ సిటీజన్ ఓటర్లు, దివ్యాంగ ఓటర్లు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలాలను నివారించేందుకు 22 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని ఇప్పటి వరకు 50.89 లక్షల నగదు, 28లక్షల విలువైన ఆభరణాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీపీవో చక్రవర్తి పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంకు చేరుకున్న అదనపు బ్యాలెట్ యూనిట్లు

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంకు చేరుకున్నాయి. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 29 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున నిర్వహణ కోసం రెండు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఉన్నందున ఎన్నికల సంఘం హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ నుంచి అదనంగా వెయ్యి బ్యాలెట్ యూనిట్లు కేటాయించింది. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్, రిటర్నింగ్ అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు పర్యవేక్షణలో ఈవీఎంలను భద్రపరిచారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

- పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు అలియస్ విజ్

బోధన్‌రూరల్, మే 1: పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు అలియస్ విజ్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని విజయమేరి పాఠశాలలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను ఆమె పరిశీలించారు. అనంతరం ఇందూర్ బీఈడీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత కోసం బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ గంగాధర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వరుణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న దృశ్యం

అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

- ఎంపీ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి
- కార్నర్ మీటింగ్‌లో షబ్బీర్ అలీ, మహేష్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, మే 1: కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేశామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నగరంలోని 40వ డివిజన్ గౌతంనగర్, 6వ డివిజన్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించడం ద్వారా కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయవచ్చని పేదలంతా కాంగ్రెస్ పక్షాననే నిలబడాలన్నారు. ఆనాడు ఇందిరమ్మ కాలంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలు తప్ప మళ్లీ ఏ ప్రభుత్వం కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని పేదల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఎంపీగా పోటీ చేస్తున్న అర్వింద్‌కు, జీవన్‌రెడ్డికి అసలు పోలిక లేదని నిత్యం ప్రజల మధ్య ఉండే జీవన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రత్నాకర్, జావెద్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

సీఎం రేవంత్‌రెడ్డి భాష కేసీఆర్ భాషలాగే ఉంది

- బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్

నిజామాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సీఎం రేవంత్ భాష కేసీఆర్ భాష లాగే ఉందని, సీఎం మాటలు, హామీలలో హుందాతనం లేదని.. ఆరు గ్యారంటీలపై దృష్టి మరల్చేందుకే విచిత్రమైన ప్రకటనలు చేస్తున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోరుట్లలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు అర్వింద్ రియాక్ట్ అయ్యారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోదీ కష్టపడుతుంటే.. కాంగ్రెస్ నాయకులు గాడిద గుడ్డు పేరు మీద తిరుగుతున్నారని విమర్శించారు. యూనిఫాం సివిల్ కోడ్, ఎఫ్ఆర్‌సీ వంటి అంశాలపై ప్రధాని దృష్టి పెట్టారని చెప్పారు. బీసీ, ఎస్టీ రిజర్వేషన్లు తాను ఉన్నన్ని రోజులు తీయనివ్వబోనని ప్రధాని మోదీ ప్రకటించారని గుర్తు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ పార్టీ నేతలు రిజర్వేషన్లను తీసివేస్తారని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. ముస్లింలకు ప్రత్యేకంగా ఇతర వర్గాల నుంచి తీసి ఇచ్చే రిజర్వేషన్లను మాత్రమే రద్దు చేస్తామని అన్నారన్నారు. ఈ విషయమై ప్రధాని కూడా జహీరాబాద్ సభలో స్పష్టం చేశారన్నారు. ప్రధాని మోదీ ఈడబ్ల్యూఎస్ రిజ ర్వేషన్‌ను తీసుకువచ్చారని తెలిపారు. ఈ రిజర్వేషన్ ముస్లింలకు కూడా వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే నిజాంషుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని ప్రకటించారన్నారు. చెరకు ఫ్యాక్టరీలపై క్యాబినెట్ సబ్‌కమిటీ వేసిన ఆయన ప్రస్తుతం మాత్రం సెప్టెంబరు 17 నుంచి ప్రక్రియ ప్రారంభిస్తామని స్టేట్‌మెంట్‌లు ఇస్తున్నాడని అన్నారు. సీఎం 420గా మిగిలిపోతారన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు.

నిజామాబాద్‌లోనే పసుపు బోర్డు..

పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్‌లోనే చేస్తారని అర్వింద్ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పసుపు పండించినా.. ఏర్పాటు మాత్రం ఇక్కడే చేస్తారని అన్నారు. పసుపు బోర్డు గురించి మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల సభలో ప్రధాని మోదీ ప్రకటించారని అన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డితో పాటు నేతలు పాల్గొన్నారు.



సాలూర ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న అర్వింద్

మోదీని మళ్లీ ప్రధానిని చేయాలి..

బోధన్ రూరల్, మే 1: దేశ భద్రత, ధర్మ రక్షణ కోసం మళ్లీ మోదీని ప్రధానమంత్రిని చేయాలని, రిజర్వేషన్లపై కాంగ్రెస్ దొంగనాటకాలు మానుకోవాలని, బీజేపీ గెలిస్తే యూనిఫామ్, సివిల్ కోడ్ అమల్లోకి వస్తుందని బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం మండలంలోని సాలూర, కల్దుర్కి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని మళ్లీ వారిని నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులను ప్రధాని నరేంద్ర మోదీ సరి చేయడానికి పదేళ్ల పట్టిందన్నారు. యూనిఫామ్, సివిల్ కోడ్ అమలు జరిగితే ముస్లిం మహిళల ఆత్మ గౌరవం పెరుగుతుందన్నారు. గెలిచిన వెంటనే నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తెరిపిస్తానన్నారు. ఉపాధి హామీ డబ్బులు కూడా సరిగ్గా ఇవ్వలేని అసమర్థత ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. కూలీ డబ్బులు చెల్లించకపోతే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త బుద్దె రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు మనోహర్, కూరెళ్ల శ్రీధర్, సుధాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కోరుట్లలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి



బహిరంగ సభకు హాజరైన ప్రజలు, పార్టీ శ్రేణులు

కోరుట్ల కాంగ్రెస్ జనజాతర సభ విజయవంతం

- జిల్లా నుంచి హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు

నిజామాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్లలో కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభ విజయవంతమైంది. సీఎం హాజరైన ఈ సభకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంచార్జిలు, కార్పొరేషన్ చైర్మన్లతో పాటు నేతలంతా హాజరయ్యారు. సభను విజయవంతం చేశారు. నామినేషన్ల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా నిజామాబాద్‌లో సభ నిర్వహించగా బుధవారం ఇదే పార్లమెంట్ పరిధిలో కోరుట్లలో నిర్వహించారు. ఏడు నియోజకవర్గాల పరిధిలోని నేతలు హాజరుకావడంతో పాటు సభకు క్యాడర్ కూడా హాజరయ్యే విధంగా చూశారు. పార్టీ నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి హాజరైన ఈ సభలో క్యాడర్ జోష్ పెంచడంతో పాటు అభ్యర్థికి మద్దతుగా పాల్గొన్నారు. జిల్లాకు చెందిన బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, అరికెల నర్సారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జిలు ముత్యాల సునీల్‌రెడ్డి, పి.వినయ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, ప్రేమదేవి అగర్వాల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కాకతీయ'లో ఇంటర్ ఫీజులో తగ్గింపు ప్రోత్సాహకాలు

నిజామాబాద్ అర్బన్, మే 1: పదో తరగతిలో ఉత్తమ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు కాకతీయ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు భారీ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు కళాశాల చైర్‌పర్సన్ విజయలక్ష్మి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీపీ, బైపీసీ (ఐఐటీ, మెడికల్ కోచింగ్‌తో సహా) ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో అడ్మిషన్ పొందేవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఇంటర్ రెండు సంవత్సరాలు ఉచిత కోచింగ్ ఉంటుందని, కేవలం హాస్టల్ ఫీజు మాత్రమే తీసుకోబడుతుందన్నారు. పూర్తి వివరాలకు 9182029525, 9177556270 కు సంప్రదించాలని కోరారు.

యశోద హాస్పిటల్స్

యశోద మెడికల్ సెంటర్

ఎచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, నిజామాబాద్

మెడికల్ & సర్జికల్ ఆంకాలజీ వ్యాధులకు కన్సల్టేషన్

మెడికల్ హెమటాలజీ కన్సల్టేషన్

ప్రతి నెల 1వ శుక్రవారం, ఉ॥ 11 గం॥ - సా॥ 4 గం॥

సంప్రదించవలసిన వారు

అసాధారణ మచ్చలు, గడ్డలు, మానని పుండ్లు, రొమ్ములో నొప్పిలేని కణితులు, దగ్గినప్పుడు రక్తం రావడం, ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం / పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, రక్తహీనత, అన్ని రకాల రక్త సంబంధిత వ్యాధులు

డా॥ భాను ప్రకాష్ బండ్లమూడి
MD (Manipal), DM (JIPMER)
కన్సల్టెంట్ మెడికల్ హెమటో ఆంకాలజిస్ట్
యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్



సర్జికల్ ఆంకాలజీ కన్సల్టేషన్

ప్రతి నెల 1వ శుక్రవారం, ఉ॥ 11 గం॥ - సా॥ 4 గం॥

సంప్రదించవలసిన వారు:

రోబోటిక్ & లాపరోస్కోపిక్ సర్జరీలు, రొమ్ము క్యాన్సర్, తల & మెడ క్యాన్సర్, స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లు, కీమో & రేడియేషన్ థెరపీ, జీర్ణశయాంతర క్యాన్సర్లు - ఎముక & మృదు కణజాల క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్

డా॥ సోమ శ్రీకాంత్
MS, M.Ch Surgical Oncology
FMAS, FICRS, FIAGES,
FALS (Oncology)
కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్
యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్



అపాయింట్‌మెంట్ కొరకు: 897 846 7272 | 709 368 3939

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

అర్చన 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తారకరామ 70ఎంఎం - కాచిగూడ 2.15,9.00 | కోహినూర్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి 70 ఎంఎం - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15 | బాలాజీ 70 - బండ్లగూడ 2.00,9.00 | విజయలక్ష్మి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15 | వెంకటరమణ 70ఎంఎం ఏ/సి - కాచిగూడ

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ 70 - కాచిగూడ 11.15,6.00 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.15,9.15

GLOBAL CINEMAS RELEASE



వందశాతం ఉత్తీర్ణత సాధించిన హసాకొత్తూర్ పాఠశాల విద్యార్థులు

హసాకొత్తూర్ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

కమ్మర్‌పల్లి, మే 1: పదో తరగత పరీక్ష ఫలితాల్లో కమ్మర్‌పల్లి మండంలోని హసాకొత్తూర్ ఉన్నత పాఠశాల వందశాంత ఉత్తీర్ణత సాధించి మండలంలో నే వరుసగా 13వ సారి వంద శాతం రిజల్ట్ సాధిస్తూ ముందు వరసలో నిలిచింది. 2011-2012 విద్యా సంవత్సరం నుంచి వరుసగా వంద శాతం రిజల్ట్‌ను సొంతం చేసుకుంటూ వస్తుంది. వందశాతం రిజల్ట్ సాధించిన ఈ పాఠశాల కరోనా సమయంలోనూ రెండేళ్ల పోనూ 11సార్లు వరుసగా వందశాంత ఉత్తీర్ణతను సాధించి రికార్డుల్లో నిలిచింది. మండలకేంద్రానికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పాఠశాల గతంలో ఒక ఐఏఎస్ (కోట అంబరీష్ కలెక్టర్), ఒక ఐఎఫ్ఎస్ (పద్మనాభరెడ్డి ఇండియన్ సోషల్ ఫారెస్ట్) లాంటి వారిని అందించిన చరిత్ర ఈ పాఠశాల నిలిచింది. గతం నుంచి నేటి వరకు ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎందరో ఉన్నత చదువుల్లో రాణిస్తున్నారు.

నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30 | శివశక్తి 70 - కాప్రా 11.00,2.30,6.00,9.30

జీజీహెచ్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

పెద్దబజార్, మే 1: జీజీహెచ్‌లో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హజ్ యాత్రకు వెళ్లడానికి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా నుంచి హజ్‌యాత్ర వెళ్లడానికి 375 మంది యాత్రికులు నమోదు చేసుకోగా అందులో సుమారు 330 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వీరన్నగుట్టలో ఉచిత వైద్య శిబిరం

రెంజల్,మే1: మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి జిల్లాలో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో పలు వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని సంస్థ ఫౌండర్ సూర్య భగవాన్ అన్నారు. సుమారు 340మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో లయన్స్ క్లబ్ నిజామాబాద్ గవర్నర్ లక్ష్మి, లయన్స్ నిజామాబాద్ సహరా సభ్యులందరు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కమ్మర్‌పల్లి, మే 1: గత నెల 28 న రోడ్డుప్రమాదంలో తీవ్రంగ గాయపడి ఆసుపత్రి చిక్సిపొందుతున్న శ్రీరాముల శ్రీకాంత్ (32) అనేవ్యక్తి బుధవారం మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. గత నెల 28న కోరుట్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ తన బైక్‌పై ముప్కాల్ వెళ్లి తిరుగు ప్రయాణంలో కమ్మర్‌పల్లి శివారులోని మార్కెట్ కమిటి చెక్‌పోస్టువద్ద మెట్‌పల్లి నుంచి వస్తున్న అటో ఎదురుగా ఢీకొట్టడంతో శ్రీకాంత్ తలకు బలమైనగాయాలయ్యాయి. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

'పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం'

డొంకేశ్వర్, మే 1: పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి అన్నారు. బుధ వారం డొంకేశ్వర్ మండలంలోని అన్నారం, సిర్పూర్, నడ్కుడ, గాదేపల్లి, చిన్న యానం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లిన ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సం క్షేమ థకాల గురించి వివరించి, వంద రోజుల్లో గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలకు అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, దేగాం గంగారెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు గణేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

డొంకేశ్వర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బార్ల సాయికిరణ్‌రెడ్డి స్మారక క్రికెట్ పోటీలు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంటల పీఏసీఎస్ ఛైర్మన్ భరత్‌రెడ్డి, గోపిగౌడ్, రామకృష్ణ, శ్యామ్‌గౌడ్, బ్రదర్స్ యూత్ సభ్యులు సతీష్, ప్రశాంత్, అరుణ్, చింటు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

రేపే బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA (GANESH BHARI) 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | అంజలి 70 - సికింద్రాబాద్ 6.00,9.00 | లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.40
మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30 | రామకృష్ణ 70 - అబిడ్స్ 11.30,6.00
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.30,8.45

MAHA MOVIES 7799172022

జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్, మే 1: స్వర్గీయ భూలోకం చలపతిరావు 63వ జయంతి సందర్భంగా జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్నేహ సొసైటీలో పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, సూర్యప్రకాష్, సభ్యులు శ్రీధర్‌రావు, రాకేష్‌కుమార్, వినోద్‌రెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా దయాకర్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, మే 1: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్‌చైర్మన్‌గా జిల్లాకు చెందిన న్యాయవాది దయాకర్‌గౌడ్ నియామితులయ్యారు. రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 మంది వైస్ చైర్మన్లు, 9 మంది కన్వీనర్లను నియమించగా దయాకర్‌గౌడ్‌ను రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమించారు. గత 22 ఏళ్లుగా న్యాయవాదిగా పనిచేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీలోను ఆయన కొనసాగుతున్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్, జిల్లాకు చెందిన నాయకులు సుదర్శన్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీ ర్ అలీ, మధుయాష్కి, ఇతర నేతలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఘన్‌పూర్‌లో పడకేసిన పారిశుధ్యం



రోడ్డు ప్రవహిస్తున్న మురుగు నీరు



కాలనీలో మట్టిరోడ్డు

డిచ్‌పల్లి, మే 1: మండలంలోని ఘన్‌పూర్ పరిధిలో నూతనంగా ఏర్పాడ్డ బీసీ కాలనీ,మహాలక్ష్మీనగం కాలనీల లో మౌళిక వసతులు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మురుగ కాల్వలు లేకపోవడంతో మురుగు రోడ్డుపై ప్రవహిస్తుంది. అంతర్గత రోడ్లు లేక వర్షకాలంలో బురదతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈకాలనీలో నూతనంగా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. కాలనీలోని ఇండ్ల నుంచి వచ్చేట్యాక్స్‌లు మాత్రం పంచాయతీ అధికారులు ముక్కు పండి వసూళ్లు చేస్తున్నారు. కానీ మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదు. చెత్త చెదారం రోడ్లపై పేరుకుపోతుంది. చెత్త సేకరించే టాక్టర్ సైతం ఈ కాలనీ కి రావడం లేదని కాలనీ వాసులు తెలిపారు. విద్యుత్ సౌకర్యాం లేక వీధి దీపాలు సైతం వెలగడం లేదు. ఈ విషయాలపై స్థానికులు గతంలో డీపీవో జయసుధకు స్థానికులు సైతం పిర్యాదు చేశారు. పిర్యాదు చేయడంతో కొన్ని రోజుల పాటు చెత్త సేకరించే టాక్టర్ వచ్చేది.తిరిగి గత ఆరు నెలల నుంచి కనీసం చెత్త సేకరించకపోవడంతో కాలనీల్లో దుర్గంధం వెదజల్లుతుంది. ఈ కాలనీ లోనే గతంలో మినీ కలెక్టరేట్ గా బాసిల్లిన టీటీడీసీ కేంద్రం ఉంది. ఇందులో ఇప్పటికే జిల్లా స్థాయి సమావేశాలు జరుగుతుంటాయి. జిల్లా అధికారులు వస్తుంటారు. కావున ఇప్పటికైన ఘన్‌పూర్ పంచాయతీ అధికారులు బీసీ కాలనీపై చిన్న చూపు చూడకుండా ప్రత్యేక శ్రద్ధ తో మౌళిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

బీసీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

డిచ్‌పల్లి, మే 1: గత కొన్నేళ్లుగా మేము ఇక్కడే ఉంటున్నం. కాలనీలో మురుగు కాల్వ లు లేక మురుగు రోడ్లపై ప్రవహిస్తుంది. చేత్త సేకరన జరగ పో వడంతో రోడ్లపై చెత్త కుప్పలు పేరుకుపోయి పందులు సంచరిస్తున్నాయి. స్థాని కులు ఆనారోగ్యం భారిన పడే ఆ స్కారం ఉంది. కాలనీలో సీసీ రోడ్లు లేక వర్షకా లంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నం. విద్యుత్ లైట్లు సైతం వెలగడం లేదు. కాలనీలో పంచాయతీ అధికారులు మౌళిక సదుపాయాలు కల్పించాలి. కనీసం మిషన్ భగీరథ కుళాయి కనెక్షన్ లు ఇవ్వడం లేదు. బీసీ కాలనీ అభి వృద్ధిపై పంచాయతీ అధికారులు చిన్న చూపూ చూడటం సరికాదు.

\- మేడిద నర్సవ్వ

త్వరలో మురికి కాల్వల నిర్మాణం చేపడుతాం: సునీల్

బీసీ కాలనీలో త్వరలో సీసీ రోడ్ల తో పాటు, డ్రైనేజీ వ్యవస్థను నిర్మా ణానికి ఉన్నతాధికారు లకు ప్రతి పాద నలు పంపిస్తాం. ఎలక్షన్ కో డు వల్ల అభివృద్ది ప నుల్లో ఆలస్యం ఏర్పాడుతుంది. బీసీ కాల నీల్లో అన్ని రకాల మౌళిక సదు పాయాలు కల్పిస్తాం.

దేశం బాగుండాలంటే మోదీ మళ్లీ రావాలి

● నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్



ఏర్గట్లలో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్

ఏర్గట్ల, మే 1: దేశం బాగుండాలంటే మళ్ళీ మోదీయే రావాలని బిజేపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. బుధవారం ఏర్గట్ల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ధైర్యంగా ఉండాలంటే మోడీ మళ్ళీ రావాలని, రోజుకు 18 గంటలకు పైగా దేశం కోసం పని చేసే ప్రధాని ఎవరు లేరని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశానికి విలువ తెచ్చిన ఘనత మోడీయేనని అన్నారు. తమ విలువైన ఓటును బిజేపికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు ఎలేటి మల్లికార్జున్ రెడ్డి, ఎలేటినారాయణ రెడ్డి, గుండవిఠల్, వాసంమనోజ్, గడ్డం శ్రీని వాస్, ఇట్టేడిశ్యామ్, నాగరాజ్‌గౌడ్, పొత్కూరి మహేష్,తోకల నర్సయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మోర్తాడ్: పసుపు పంట నిజామాబాద్ నుంచి రైతులు నేరుగా అమెరికాకు ఎగుమతి చేసే రోజులు రానున్నాయని దీని వల్ల పసుపు రైతులు రూ.30వేల వరకు ధర పొందుతారని నిజామాబాద్ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. బుధవారం రాత్రి మోర్తాడ్‌లో జరిగిన కార్నర్ సమావేశంలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగిన తర్వాతనే పసుపు ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం రూ.6వేల300కోట్ల రుణాలు ఇచ్చిందని అన్నారు. జిల్లాలో 15లక్షల పై చిలుకు పేదకలు ఉచితంగా బియ్యం అందజేసింది, ఇంక ఐదేళ్ల కొనసాగుతుందని అన్నారు. పసుపు ద్వారా ఇతర దేశాల్లో అనేక మందులు, ఇతర వస్తువులు తయారు చేస్తున్నారని, నిజామాబాద్‌లో కూడా రైతులకు లబ్ధిచేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గల్ఫ్‌బోర్డు ఏర్పాటు చేస్తామని మోసపు మాటలు చెబుతున్నారని, కాంగ్రెస్ ప్రణాళికలో ఎందుకు చేర్చలేదని విమర్శించారు. పాకిస్తాన్, అఫ్ఘానిస్థాన్ ఇతర దేశాల నుంచి వచ్చిన ముస్లీంలకు పౌరసత్వం అందిస్తే స్థానిక ముస్లీంలు నష్టపోతారని అర్వింద్ అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు హిందువులకు ఎంతో అవసరమని నరేంద్రమోదీ మూడవ సారి ప్రధాని అయితే భారతదేశ అభివృద్ధి రూపురేఖలు మారుతాయని అర్వింద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కమ్మర్‌పల్లి, మే 1: పసుపు రైతులు ధరలు పెరుగుతున్నాయన్న సంతోషంతో పాటు రానున్నరోజుల్లో జిల్లా లో పసుపు ద్వార వివిదకరాల ఉత్పత్తులు కార్ఖణాలు ఏర్పాటు చేసి ఈ ఉత్పత్తును ఇతర రాష్ట్రలకు కాకుండా నేరుగా కంటేరన్నద్వార అమెరికాకే ఎగుమతులు చేసేవిదంగా ప్రణాలికలు రూపొందిస్తున్నామని బీజేపి మూడవసారి అధికారంలోకి వచ్చిరాగానే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. బుధవారం రాత్రి కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో ఆయాన మాట్లాడుతు కాంగ్రెస్ ఆరుగ్యారంటీలు అటకెక్కాయన్నారు. ఈసారి చేస్తామని మల్లి ప్రజలముందుకు వస్తున్నారని బిసి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు ఎత్తదవేస్తారని అసత్యప్రచారాలు చేస్తున్నారనిఆరోపించారు. షుగర్ ఫ్యాక్టరీలు తెలిపిస్తామని ఊకదంపుడు హమీలిస్తున్నారు. ఫ్యాక్టరీలు స్టార్ట్ చేస్తామని వచ్చిన వ్యాపారుల నుండి కోట్లరూపాయల ముడుపులు ఆశించడంతో వెనక్కితగ్గారని అన్నారు. అదికేడ బీజేపీతోనే సాధ్యమన్నారు. వారి మాటలు నమ్మవద్దన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు నరేంద్రమోదీ చలువవల్ల సాదించాగలిగానన్నారు. త్వరలోనే పసుపు ఉత్పత్తు తయాని కేంద్రాలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నాన్నరు. పసుపు పంట ధరలపై ముందు చూపులేకనే పసపు రైతులు దాగాలు పడ్డారని అన్నారు. పసుపుతో పాటు వివిద వివిద పంటలరైతులను ఆదుకునేందుకు బీజేపీ ముందుసూపుతో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్యధరలపై పెట్టిన శ్రద్ధ రైతులపై చూపలేదన్నారు. జ.క్రాన్‌పల్లి లో విమానశ్రయం ఏర్పాటు బీజేపీతోనే సాధ్యమన్నారు. మహిళ సంఘాలకు రానున్నరోజులు మంచిరోజులు చూడనున్నారన్నారు. మరో ఐదేళ్లు ఉచిత రేషన్, మహిళసంఘాలకు త్వరలో డ్రోన్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్వర్గ సభ్యులు ఏలేటీ మల్లికార్జున్ రెడ్డి, బద్దం లింగారెడ్డి, రెంజర్ల గంగారాం, మండల పార్టీ అధ్యక్షుడు కట్ట సంజీవ్, చింత శ్రీకుమార్, రెంజర్ల గంగాధర్, చింత ప్రవీన్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

సుభాష్‌నగర్, మే 1: కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఆంద్యాల లింగయ్య, గంగాధర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. నగరంలోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్‌లో ఎన్నికలను నిర్వహించారు. అన్ని స్థానాలకు ఉపసంహరణ అనంతరం ఏకైక పోటీదారులు ఉండటంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎంవి సుబ్బారావు, శ్రావణ్‌రెడ్డి, బొబ్బిలి నర్సయ్య, హైదర్, గంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు రాజేశ్వర్,శ్రీనివాస్, ప్రశాంత్, రాజేందర్, అనురాధ, కోశాధికారి సురేందర్, ఈసీ మెంబర్లు కె.గంగాధర్, హరిచరణ్, వినోద్ నాయక్, గంగారెడ్డి, సంతోష్, శంకర్, రాజు, జ్యోతి, శ్రీనివాస్, రమేష్‌లు ఎంపికయ్యారు.

సీఎం చేతుల మీదుగా ముడుపు విప్పిస్తాం

బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి : ముత్యాల సునీల్ కుమార్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ముత్యాల సునీల్‌కుమార్

ఏర్గట్ల, మే 1: ఏర్గట్ల మండలంలో రేవంత్‌రెడ్డి 'హాత్‌సే హాత్ జోడో' యా త్రలో భాగంగా ఏర్గట్లలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కాంగ్రెస్ నాయకులు చెట్టుకు ముడుపుని కట్టారని, అట్టి ముడుపుని నేడు ముఖ్య మంత్రి అయిన రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అట్టి ముడుపుని విప్పి, ఏర్గట్ల అభివృద్ధి పాటుపడతానని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలో ఎంపీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాం గ్రెస్ పార్టీకి ఎంతో ఆదరణ అభిమానం ఉందని అదే నమ్మకాన్ని ఎంపీ ఎన్నికల్లో చూపించి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండలాధ్యక్షుడు సోమదేవరెడ్డి, జీవన్, కార్య కర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు సన్మానం

వర్ని,మే1: వర్ని మండలం కూనిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనిపూర్ రాజారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ శశికళ కాంతారావు, మాజీ ఉప సర్పంచ్ రాంచందర్ రెడ్డి, అరుణ్ రెడ్డి, గోపూరి అనిల్, నారాగౌడ్, గిరి సాయిలు, లక్ష్మణ్, శంకర్, బాలు, పెద్ద రాములు, బసవయ్య, హన్మాండ్లు, వెంకటి, చందు, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

● వర్ని మండల కేంద్రంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే.శ్రీనివాస్, భాస్కర్, రవి, షైను, సత్యనారాయణ, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

మే డే సందర్భంగా కార్మికులకు సన్మానం



కార్మికులను సన్మానిస్తున్న జీజీఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు

ఆర్మూర్‌టౌన్ , మే1: పట్టణంలోని జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికులను ఘనంగా సన్మానించారు. జీజీఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ నివేదన్ పది మంది కార్మికులకు పట్టుశాలువ, మెమొంటోతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆదర్శ్ మాజీ అధ్యక్షుడు డిజె.దయానంద్, జీజీ ఫౌండేషన్ ప్రతినిధులు బెల్దారి శ్రీనివాస్, డిజె.వికాస్, కైలాస్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఒక్కరోజు వేతనం పంపిణీ

కార్మిక దినోత్సవం సందర్భంగా మాజీమున్సిల్ వైస్‌చైర్మన్ మోత్కురి లింగాగౌడ్ బుధవారం 25మంది కార్మికులకు ఒక రోజు వేతనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీడీకార్మికులకు 500మందికి ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తానని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కురి విజయ, సింద్‌తేజ్, సందన్‌తేజ్, తది తరులు పాల్గొన్నారు.

వేసవికాలంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

● టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ సీజీఎం నోడల్ అధికారి బి.అశోక్

ఆర్మూర్‌టౌన్ , మే1: వేసవికాలంలో వినియోగదారులకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ సీజీఎం నోడల్ అధికారి బి.అశోక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్మూర్ సబ్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినియోగదారులకు నిరంతరం విద్యుత్ కోసం చేసిన పనులపై ఆరా తీసి గృహ, వాణిజ్య, వ్యవసాయ, ఇతర వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని, లోఒల్టేజీ, ఓవర్‌లోడ్ సమస్య రాకుండా చూడాలని వ్యవసాయ వినియోగదారులకు అదనపు బ్రేకర్‌లు, లైన్ కంట్రోల్ ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఆయన వెంట జిల్లా పర్యవేక్షణ ఇంజనీర్ ఆర్.రవీందర్, డివిజనల్ ఇంజనీర్ సీహెచ్.హరిచంద్, ఏడీఈ శ్రీధర్, ఏఈలు మనిష, ఆశ్రిత, బాల్‌రాజ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

నవీపేట,మే1: మండలంలోని మహంతంకు చెందిన ఉద్యమారి సాయి చరణ్ అనే విద్యార్థి టెన్త్‌లో తక్కువ మార్కులు వచ్చాయని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన ప్రకారం సాయిచరణ్ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఇటీవల టెన్త్ పూర్తి చేశాడు. మంగళవారం విడుదలైన టెన్త్ ఫలితాలలో సాయి చరణ్ 8.3జీపీఏ మార్కులు సాధించాడు. తనకు 9జీపీఏ మార్కులకు పైగా సాధిస్తాననే గట్టి నమ్మకంతో ఉన్న అతడు మార్కులు తక్కువ రావడంతో మనస్తాపం చెందాడు.మంగళవారం సాయంత్రం తన ఇంట్లో గడ్డి మందును సేవించాడు. ఈ విషయం ఇంట్లో ఎవరికి చెప్పకపోవడంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం ఉదయం అతడు వాంతులు చేసుకోవడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతనిని మండలంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అతడుకోలుకుంటున్నాడని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎస్ఐ యాదగిరి గౌడ్‌ను వివరణ కోరగా తమకు ఎటువంటి పిర్యాదు అందలేదని అన్నారు.

బాధిత కుటుంబానికి గల్ఫ్ బ్రదర్స్ చేయూత



ఫిక్స్ డిపాజిట్ బాండ్‌లను అందజేస్తున్న గల్ఫ్ బ్రదర్స్ ప్రతినిధులు

జక్రాన్‌పల్లి, మే1: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు తలారి ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు భార్య సవిత, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. ప్రసాద్ గల్ఫ్ దేశామైన దుబాయికి వెళ్తూ రెండు నెలల క్రితం శంషాబాద్ ఎయిర్ పోర్టులో గుండెపోటుతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నా సదుద్దేశంతో గల్ఫ్ బ్రదర్స్ అసోసియేషన్ సభ్యులు కొంత నగదును జమ చేశారు. ప్రతీఒక్కరు చేయిచేయి కలిపి బాధిత కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించారు. మృతుడు కూతుళ్ల అక్షర, ధరణి పేరుపై రూ.55వేల800 బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. అనంతరం బాధిత కుటుంబానికి డిపాజిట్ చేసిన బాండ్‌లను గల్ఫ్ బ్రదర్స్ ప్రతినిధులు అందజేశారు. ఆర్థికంగా సహకారం అందించిన గల్ఫ్ బ్రదర్స్ సభ్యులకు బాధిత సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ బ్రదర్స అధ్యక్షుడు కృష్ణ, సభ్యులు అబ్బులు, గంగారాజు, నవీన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బస్సు, బైక్ ఢీ ఒకరి మృతి

నందిపేట, మే1: నందిపేట మండలంలోని ఉమ్మెడ గ్రామశివారులో బుధవారం ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొనడంతో మాయపూర్‌కు చెందిన మేకల సాయన్న(48) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీసీ బస్సు ఉమ్మె డ నుంచి నందిపేట వైపు వెళ్తున్న మేకల సాయన్న కూలీ పనులు ముగించు కొని ఇంటికి తిరిగి మోటర్ సైకిల్‌పై వెళ్తుండగా బస్సు ఢీకొట్టింది. దీంతోవెనుక టైర్ ఆయన తలపై నుంచి వెళ్ళి ంది. మెదడు చిట్లిపోయి సా యన్న అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడు రోజు వారి కూలీ పని చేసు కునే వాడని గ్రామ స్థులు తెలి పారు. కుటుంబ సభ్యు లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసు కొని దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.రాహుల్ తెలిపారు.



మృతుడు సాయన్న







జిల్లా వ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు


కోటగిరిలో సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


మోర్తాడ్‌లో మేడే జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం


ధర్పల్లి మేడేలో పాల్గొన్న కార్మికులు

పెద్దబజార్, మే 1: కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి శ్రామిక వర్గం పోరాటం నిర్వహించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, డివిజన్ కార్యదర్శి వేల్పూర్ భూమయ్య పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని కోటగల్లిలోగల ఎన్ఆర్‌భవన్ ఎదుట 138వ మేడేను ఘనంగా నిర్వహించారు. అనంతరం మేడే జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని అన్నారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని సంపదను కొద్దిమంది చేతుల్లో పెడుతూ లక్షల కోట్లు రుణమాఫీ చేశారని అన్నారు. మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం శ్రామికవర్గం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు దాసు, సూర్య శివాజీ, జల్ల మురళి, మోహన్, సీపీఐఎంఎల్ నాయకులు నీలం సాయిబాబా, పరుచూరి శ్రీధర్, పీడీఎస్‌యు నాయకులు జన్నారపు రాజేశ్వర్, దేవిక, గంగాధర్, సుప్రియ, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● సీఐటీయూ ఆధ్వర్యంలో

నగరంలోని సారంగపూర్‌లో గల సీడ్స్ కంపెనీ ఎదుట సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నీలవతి, సరస్వతి, గంగాధర్, లక్ష్మి, మల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

● నిజామాబాద్ బీడి, మస్దూర్ సంఘం ఆధ్వర్యంలో

నగరంలోని కసాబ్‌గల్లిలో నిజామాబాద్ బీడి, మస్దూర్ సంఘం కార్యాలయం ఎదుట సంఘం ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్ చేతుల మీదుగా కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మీసాల సుధాకర్‌రావు, కార్యదర్శి సాయరెడ్డి, రాజన్న, నారాయణ, మమత, విజయలక్ష్మి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

● తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో

నగరంలోని శ్రామిక్‌నగర్ లో గల మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు నర్సయ్య, మల్లేష్, మారుతి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

● సీపీఎం ఆధ్వర్యంలో...

నగరంలోని నామ్‌దేవ్‌వాడలో గల సీపీఎం కార్యాలయం ఎదుట ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, సబ్బాని లత, గోవర్ధన్, సుజాత, విఘ్నేష్, కృష్ణ, శివలింగం, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

● ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలోగల ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట 138వ మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, రవికుమార్, రాములు, నాగేష్, అనిల్, రమేష్, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

● బీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో

నగరంలోని సుభాష్‌నగర్‌లోగల బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ కార్యాలయం ఎదుట మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ నాయకులు మేకల రాజేందర్, రమేష్, సతీష్ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మోపాల్: మోపాల్ మండలంలో బుధవారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాణాకుర్దు, మోపాల్, సిర్పూర్, బోర్గాం, మాధవనగర్, శ్రామికనగర్, గూడెం తదితర గ్రామాల్లో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రంలో బుధవారం 138వ మేడే ఉత్సవాలను ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మేడే జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి రమేష్, దామోదర్, అఫ్రోజ్, రాములు, రాజు, సునీత, కస్తూరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: కార్మికులు చికాగో పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని వామ పక్షాల పార్టీల నాయకులు మల్లేష్, వరదయ్య, ఏశాల గంగాధర్, శంకర్ గౌడ్‌లు అన్నారు. బుధవారం మేడే సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా, మున్సిపల్ కార్యాలయం, పోస్టాఫీస్, రాకాసిపేట తదితర ప్రాంతాలలో మేడే జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: ప్రపంచ కార్మిక దినోత్సవంను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు మేకల ఆంజనేయులు, సీపీఎం మండల కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలో బుధవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ పార్టీ జెండాను మండల కార్యదర్శి విఠల్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను తొలగించే ప్రయత్నం చేస్తున్న బీజేపీకి ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీపీఐతో పాటు ఏఐటీయూసీ, గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, సాయాగౌడ్, విండో అధ్యక్షులు సునీల్ కుమార్, మాజీ జడ్పీటీసీ శివరాజ్ దేశాయ్,కొల్లూర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: హక్కులను సాధించాలంటే పోరాటాల ద్వారానే సాధ్యం అవుతాయని చికాగో కార్మికులు నిరూపించారని కార్మిక అమరుల స్ఫూర్తితో పోరాడి ఎన్నో చట్టాలను సాధించుకున్నామని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు పార్వతి రాజేశ్వర్, పెద్దులు అన్నారు. మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో మంగళవారం ప్రపంచ కార్మికుల దినం మేడేను పురస్కరించుకుని కార్మికుల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్డెన్న, నసీర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండలంలో మేడేను కార్మికులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని జక్రాన్‌పల్లి, పడకల్ గ్రామాల్లో సీఐటీయూ, పంచాయతీ కార్మికులు మే డే జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ,పంచాయతీకార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మోర్తాడ్ మండల కేంద్రంలో మేడే వేడుకలను మాస్‌లైన్ ఆధ్వర్యంలో బుధవారం మేడే జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు యమున ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు కిషన్, దాయల్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మెండోర: మండలంలో పోచంపాడ్ గ్రామంలో తెలంగాణ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఉద్యోగుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు, సూపరిం టెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, డీఈ శ్రీనివాస్, 1104యూనియన్ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: ఆర్మూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆరేపల్లి సాయిలు, మౌలానా, శ్రీకాంత్, ఫిరోజ్, రహీం, మల్లన్న, మాదరినరేష్, లక్ష్మణ్, కేతావత్ రమేష్, పరశురాం, శీను పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిపోమేనేజర్ రమేష్, గోపి, ఆర్.పోచయ్య, సీపీఎం కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్:మండలంలోని ఆయా గ్రామాల్లో 138వ మేడే వేడుకలను ఘనంగా నిర్వ హించారు. బుధవారం మండలంలోని బోర్గం(కె) గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మేడే జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు జైశెట్టి సాయిరెడ్డి, కృష్ణగౌడ్, గంగాధర్, కార్మికులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లపై పోలీసుల తనిఖీలు

ఖిల్లా, మే 1: నగరంలోని డయాగ్నోస్టిక్ స్కానింగ్ సెంటర్లపై బుధవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఇటీవల స్కానింగ్ సెంటర్లలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు, ఫోటోలు తీయడం, అమ్మాయిలతో తప్పుగా ప్ర వర్తించడం వంటివి తమ దృష్టికి రావడంతో ట్రైనీ ఐపీఎస్ చైతన్యరెడ్డి నేతృత్వంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనెవార్ ఒక ప్రకటన విడుదల చేశారు. లింగనిర్ధారణ పరీక్షల ద్వారా స్కానింగ్‌లో గుర్తించి చెప్ప డం చట్టప్రకారం నిషేధం అని తెలిపారు. ఎవ రైనా లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై మహిళా ఐపీఎస్ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం



వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొన్న చిన్నారులు

నిజామాబాద్ అర్బన్, మే 1: ఇస్కాన్ ద్వారకనగర్ ఆధ్వర్యంలో ఈనెల 12 వరకు నిర్వహించనున్న సంస్కార సమ్మర్ క్యాంప్ బుధవారం ప్రారంభమైంది. భగవత్ ఆరతి, దర్శనం, యోగా, మెడిటేషన్, ప్రసాదం, అల్పాహారాలు అందించిన అనంతరం భగవద్గీత శ్లోకాలు, సంస్కృతం, ఉత్సాహభరితమైన ఆటలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చిన్నారులు ఈ క్యాంపులో పాల్గొన్నారు. వ్యక్తిత్వ విలువలతో కూడిన విషయాలను, సహజంగా మట్టి వినాయకుల ప్రతిమలు, రాఖీ పండుగకు రాఖీలు, దీపావళికి ప్రమిదలు, హోలీకి సహజమైన రంగులను తయారు చేయడం తదితర విషయాలను ఈ క్యాంపులో నేర్పిస్తామని అధ్యక్షుడు సిద్ధ బాలరాందాస్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌లు పిల్లలకు వ్యసనాలుగా మారడం వల్ల దానివల్ల కలుగుతున్న నష్టాలను వివరిస్తూ భక్తిపాటలు, రామాయణం, మహాభారతం, తదితర విషయాలను పిల్లలకు నేర్పిస్తామన్నారు. ఈనెల 12తో శిక్షణ కార్యక్రమయం ముగుస్తుందని ఆయన తెలిపారు.

ప్రతీ అధికారి పరిపాలన దక్షత కలిగి ఉండాలి

ఎడపల్లి, మే 1: ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పరిపాలన దక్షత కలిగి ఉండాలని, అలాంటి దక్షత కలిగి ఉన్న వ్యక్తి గోపాల కృష్ణ అని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ, శోభారాణి దంపతుల ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయనతోపాటు, సహ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు గోపాల కృష్ణ గురించి మాట్లాడుతూ ఆయన ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నామని ఇంకా నేర్చుకోవాల్సి ఉందన్నారు. అనంతరం ఎంపీడీవో గోపాల కృష్ణ మాట్లాడుతూ పెద్ద కుటుంబంలో జన్మించిన నేను మా నాన్న పూజలు, హరి కథలు, ప్రతిష్ఠలు అలాంటి కుటుంబం మాది, కరెంటు లేని గుడిసెలో బతికాం, కుంభవృష్టి వర్షాలు రావడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. సంఘంలో ఏం చదువుకున్నాం అనేది ముఖ్యం కాదు, ఏం చేస్తున్నాం, ఎలా చేస్తున్నాం అనేదే ప్రధానం అని అన్నారు. ఉద్యోగంలో జీవితం నేర్చుకున్నాం. శిక్షకుడు నవ్వుతూనే ఉండాలనే సంకల్పంతో నేటికి అలానే జీవిస్తున్నా. ఇక ముందు పదవీ విరమణ పొందే వారు ఇష్టంగా పని చేస్తే ఎంతటి కష్టం పనినైనా ఎదుర్కోవచ్చు. 39 ఏళ్లుగా ఉత్తమ ఉద్యోగిగా ఉన్నత స్థాయిలో గుర్తింపు పొందిన నాకు విధుల నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఉష, జిల్లా పంచాయితీ అధికారి తరుణ్ కుమార్, బోధన్ ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్, డిఆర్‌డీఓ సాయాగౌడ్, ఎడపల్లి, రెంజల్ ఎంఈఓలు రామారావు, గణేష్ రావు, అంబుడ్స్ మెన్ శ్రీనివాస్ రావు, వెంకటానాథం, అశోక్ శర్మ, బుస్స ఆంజనేయులు, ఎడపల్లి మండల పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి రైతు మృతి

ఎడపల్లి, మే 1: ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామ శివారులో ట్రాక్టర్ బోల్తా పడి మఠం నర్సయ్య అనే రైతు మరణించాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మఠం నర్సయ్య అనే రైతు ట్రాక్టర్‌తో పొలం దుక్కి దున్నడానికి రాంపూర్ చెరువు కట్టపై నుండి వెలుతుండగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో రైతు నర్సయ్య అక్కడికక్కడే మరణించాడు. స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు.

కామారెడ్డిలో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

కామారెడ్డిటౌన్, మే 1: జిల్లాలో రోజురోజుకూ ఎండ వేడిమి ఎక్కువవుతోంది. జిల్లా వ్యాప్తంగా 43 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం కామారెడ్డిలో 43.8డిగ్రీలు, బిచ్కుంద 43.7, రామారెడ్డి 43.7, కోల్లూర్ 43.2, బీబీపేట 42.9, హసన్‌పల్లి 42.7, తాడ్వాయి 42.4, దోమకొండ 42.4, ఆర్గొండ 42.3, బీర్కూర్ 42.3, ఎల్పుగొండ 42.3, భిక్కనూర్ 42.3, సదాశివనగర్ 42.2, బొమ్మన్‌దేవాయిపల్లి 42.0, మాచాపూర్ 41.9, డొంగ్లి 41.9, లచ్చపేట 41.8, పిట్లం 41.8, నస్రూల్లాబాద్ 41.8, నాగిరెడ్డిపేట 41.7, మేనూర్ 41.7, పెద్దకొడప్‌గల్ 41.6, జుక్కల్ 41.5, సోమూర్ 41.4, సర్వపూర్ 41.4, లింగంపేట 41.1, ఇసాయిపేట 40.9, మక్తుంపూర్ 40.4, గాంధారి 40.3, పుల్కల్ 40.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

బాల్యవివాహం చేసిన పది మందిపై కేసు

రాజంపేట, మే 1: మండలంలోని ఓ మారుమూల తండాలో బాలిక వివాహం చేసినందుకు పది మం దిపై ఫిర్యాదు చేసినట్లు జిల్లా పరిరక్షణ అధికారి మాలోత్ మోహన్ తెలిపారు. బుధవారం రాజంపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పెళ్లికి హాజరైన వారిపై, పెళ్లిచేసిన పంతులు, కుటుంబ సభ్యులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా మాలోత్ మోహన్ మాట్లాడుతూ.. గతనెల 27న బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నించగా బాలలపరిరక్షణ విభాగం అధికారులు అక్కడికి వెళ్లి కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కానీ కుటుంబ సభ్యులు కౌన్సెలింగ్ అనంతరం వివాహం చేయమని మరుసటిరోజు ఎవరికి తెలియకుండా వివాహం జరిపించారని అధికారులు తెలిపారు.

అబద్ధపు మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలంటే కారుకు ఓటేయ్యండి
- కేసీఆర్ అమలు చేసిన పథకాలతోనే లబ్ధి పొందుతున్న జనం
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్


బోధన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్


సమావేశానికి హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు

బోధన్ రూరల్, మే 1 : అబద్ధపు ఝూటా మాటలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని రమాకాంత్ కళ్యాణ మండపంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలతోనే ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. సుదర్శన్‌రెడ్డి బోధన్ ప్రాంతానికి చేసింది శూన్యమని ఆరోపించారు. తనను ఎంపీగా గెలిపిస్తే బోధన్ నుంచి మిర్జాపూర్ రైల్‌ను పునఃప్రారంభించాలని, నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని, గల్ఫ్ సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీనిచ్చారు. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను బోధన్‌కు రాకుండా ప్రభుత్వం కేసులతో ఇబ్బంది పెడుతుందని, ఇది పోలీసు రాజ్యామా, కాంగ్రెస్ రాజ్యామా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయాల్లో కుటుంబ సభ్యుల పిల్లలను లాగొద్దని, కేసులతో భయపెట్టించవద్దని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని, ఆడ పిల్లల పెళ్ళిళ్ళకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఎక్కడా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతు బంధు 15 వేలు, పెన్షన్ నాలుగు వేలు, ఉద్యోగ భృతి ఎక్కడ అంటూ ఎద్దేవా చేశారు. రోజుకు నాలుగైదు సార్లు కరెంట్ పోయి సాగు, తాగునీరుకు నాలుగు నెలల్లోనే ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని అధ్వాన్నంగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఎంపీలుగా పోటీ చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు దోస్తులేనని, నువ్వున్న గెలువు, నేనన్నా గెలుస్తా అన్న విధంగా వారు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీని తెరిపి స్తానన్న హామీల అమలు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. తాను బాన్సువాడ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పార్టీపై డిస్ట్రిబ్యూటరీ సిమెంట్ కెనాల్ ద్వారా బోధన్ ప్రజలకు తాగునీరు తీసుకువచ్చానని, బ్రిడ్జిలు, హైవేలు, రోడ్లు నిర్మించానని ఆయన ప్రజలకు గుర్తుచేశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాల ప్రజలు ఈనెల 13వ తేదిన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం సాలూర మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త బుద్దె రాజేశ్వర్ కుటుంబాన్ని ఆయన పరామర్శిం చారు. అనంతరం సాలూర, జాడి జమాల్‌పూర్, కల్దుర్కి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, జడ్పీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, రవి కిరణ్, వెంకటేశ్వరరావు దేశాయ్, తోకల గంగారెడ్డి, నక్క లింగారెడ్డి, రుద్ర సత్యనారాయణ, బీర్కూర్ బుజ్జి, రాష్ట్ర మైనారిటీ నాయకులు రజాక్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్‌లు, సొసైటీ చైర్మన్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేడు నగరంలో నీటి సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్, మే 1: నగరంలో పైప్‌లైన్‌ల మరమ్మతు కారణంగా పలు వార్డులలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ మంద మకరంద్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని గౌతంనగర్, నాందేవ్‌వాడ, గోల్‌హనుమాన్, వినాయక్‌నగర్, తిలక్‌గార్డెన్ ఏరియా, ఎల్లమ్మగుట్ట, మహాలక్ష్మినగర్, మిర్చికంపౌండ్, సుభాష్‌నగర్, కంఠేశ్వర్, పంచాయతీ రాజ్ కాలనీ, గంగస్థాన్ ఫేస్-1, కంఠేశ్వర్ గడ్డ ప్రాంతంలో ఈ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నగర ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

రెంజల్‌లో బస్ షెల్టర్ ప్రారంభం

రెంజల్,మే1: రెంజల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సూర్య భగవాన్ వారి తండ్రి జ్ఞాపకార్థం రెంజల్ మండల కేంద్రంతో పాటు వీరన్న గుట్ట గ్రామంలో ప్రజల సౌకర్యార్థం బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ బుధవారం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కోసం, విద్యార్థుల సౌకర్యార్థం బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, జోన్ చైర్మన్ ఉత్తమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్‌ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ధనుంజయ్, సాయిరెడ్డి, సాయిబాబా గౌడ్, లయన్స్‌క్లబ్ సభ్యులు ప్రవీణ్, వివేకానంద, నర్సింహ రావు, ధనుంజయ రెడ్డి, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.


బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న గవర్నర్ లక్ష్మి

రూరల్ ఎంపీడీవోగా మధురిమ

నిజామాబాద్ రూరల్, మే, 1: రూరల్ మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారిగా మధురిమ నియామకమయ్యారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మల్లేష్ ఏప్రిల్ 30న పదవీ విరమణ చేశారు. దాంతో రూరల్ ఎంపీవోగా ఉన్న మధురిమకు ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు. బుధవారం మధురిమ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. రూరల్ మండల అధికారులు సూపరిటెండెంట్ ప్రవీణ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో మధురిమకు అభినందనలు తెలిపారు.

జిల్లాలో ప్రారంభమైన విద్యుత్ భద్రత వారోత్సవాలు

సుభాష్‌నగర్, మే 1: జిల్లాలో విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలను సీజీఎం, జిల్లా నోడల్ అధికారి బి.అశోక్ బుధవారం ప్రారంభించారు. ఈ భద్రత వారోత్సవాలు ఈనెల 7 వరకు కొనసాగుతాయని తెలిపారు. విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగులందరూ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సబ్‌స్టేషన్లు, లైన్‌లలో పనిచేసేవారు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పనిచేయాలన్నారు. లైన్ క్లియరెన్స్ ఆఫ్ చేసి మరమ్మతులు చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల మధ్య ఎర్తింగ్‌తో పాటు ఇతర అంశాలు పరిగణలోకి తీసుకొని భద్రత ఉండే విధంగా పనులు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రవీందర్, డీఈ ఆపరేషన్ శ్రీనివాస్, డీఈ టెక్నికల్ వెంకటరమణ, ఏడీఈలు ప్రశాంత్‌రెడ్డి, చంద్రశేఖర్, తోటరాజశేఖర్, వీరేశం, పట్టన ఏఈలు నాగశర్వాని, నగేష్, గంగాశేఖర్, శ్రీవిద్య, అసదుద్దీన్, ప్రణయ్‌తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ విడుదల

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.140	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	రూ.145	రూ.275	రూ. 295

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.70,600	రూ.65,000	రూ.840

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ప్రేమికుడు (1.00)
: వకీల్ సాబ్ (4.30, 10.30)
స్క్రీన్-2 : గాడ్జిల్లా అండ్ కాంగ్ (3డీ) (1.15, 3.55)
: ప్రేమికుడు (6.35)
: బడే మియాన్ చోటే మియాన్ (హిందీ 3డీ) (10.05)
స్క్రీన్-3 : రత్నం (12.45)
: టిల్లు స్క్వేర్ (4.00, 10.00)
: నాచ్‌గా గుమా (మరారి) (7.00)
స్క్రీన్-4 : మంజుమ్మల్ బాయ్స్ (1.25, 4.20, 7.15)
: రత్నం (10.10)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : రత్నం (1.30, 4.30, 7.30, 10.30)
స్క్రీన్-2 : వకీల్ సాబ్ (1.20, 7.30)
: మంజుమ్మల్ బాయ్స్ (10.30)
స్క్రీన్-3 : టిల్లు స్క్వేర్ (1.45)
: మంజుమ్మల్ బాయ్స్ (4.40)

దేవి : టిల్లు స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహాల్ : వకీల్ సాబ్ (11.15, 2.15, 6.15 9.15)
నటరాజ్ : హ్యాపీడేస్ (11.15, 2.15, 6.15 9.15)
విజయ్ : రత్నం (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్

CLASSIFIEDS

అంకం వారి మ్యారేజ్ బ్యూరో
పద్మశాలి, మున్నూరుకాపు, గురడి రెడ్డి, విశ్వబ్రాహ్మణ, ఆర్యవైశ్య, కమ్మరి, బోయి, మాల, వెల్మ, కుమ్మరి కులాలతో పాటు మొదటి, రెండవ సంబంధాలు చూడబడును. పాత టు టౌన్ రోడ్, పెద్దబజార్, నిజామాబాద్. అంకం మురళీధర్, సెల్ : 9502034085
AJZ-000

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282